# ప్రయోగాలు

## కాండేక

ఎత్తుగావున్న గుట్ట ఎక్కి చుట్టూ చూసింది పులి. పచ్చిక బయళ్ళలో జింకలు మేస్తున్నాయి సమృద్ధిగా నీళ్ళున్నాయి జలాశయాల్లో సెలయేళ్ళు నిండుగా ప్రవహిస్తున్నాయి. నక్కలు ఎక్కడా కనపడలేదు "సబ్ ఠీక్ హై" అనుకుని గట్టిగా గర్జించింది పులి ఆడవి అంతా మార్మోగింది పులి గాండ్రింపుతో. ఒక క్షణం ఆగి. చెవులు రిక్కించి వింది పులి మేస్తున్న జింకలు పారిపోతున్న ధ్వని తప్ప అంతా నిశ్శబ్దం.

తృప్తిగా తలాడిస్తూ తన గుహకేసి గంభీరంగా నడవసాగింది పులి. గుహ సమీపిస్తున్న కొద్దీ పులి గుండెలో గుబులు గుహలోపల అడుగు పెడుతూ వుంటే పులిపిల్ల అడిగింది. "నాన్నా! ఒకసారి గర్జించవూ?"

పులి గొంతు సవరించుకుని అగినబోయి పులి రాణిని చూసి ఆగిపోయింది. "కిచు" మని వింత ధ్వని బయటకు వచ్చింది. అల్లరిగా నవ్వుతూ పులిపిల్ల అడిగింది "నీ గొంతుకి పోయిందా? ఏడుస్తున్నట్టుగా వుందే నీ అరుపు?"

"కొంచెం జలుబు జేసింది. మీ అబ్బ లేనప్పుడు బిక్కు అడుగు... ఇట్టో అత్త బంచ్చిగారాదు..." జలుబు చేసినట్టు గొంతు అభినయిస్తూ అంది పులి

ఇదంతా చూస్తూ పులిరాణి నర్మగర్భంగా నవ్వుకుని ఒక్కసారి వురిమి చూసింది పులిరాజును.

"అంబోబ్బో... అలా బయటికి వెళవాబ్... రా..." అంటూ గుహ బయటికి వచ్చి నిలబడింది పులి.

* * *

పెంటారెడ్డికి భయంగా వుంది. సర్పంచ్ వీరప్పకు తనంటే పడడంలేదు ఈ మధ్య పంచాయితీ కంట్రాక్టులు పట్టె, పదీ పరకా వెనకేసుకుంటూ. రెండు పరకలు విదిలిస్తూ బాగానే నడిపించుకుంటూ వస్తున్నాడు పెంటా రెడ్డి ఎందుకో వీరప్పకి తనంటే సూరేకారం నెత్తి కెక్కుతూ వుంది. ఈ మధ్యలో.

"వీరప్ప ఈ సారి రోడ్డు కంట్రాక్టు నా కిచ్చేట్టులేదు. మట్టి కొని పెట్టాను. ఈ పని నాకు రాకపోతే మట్టి కొట్టుకుపోతాను..." బాధ పడుతూ అన్నాడు కరణం రామకిష్టయ్యతో, పెంటారెడ్డి

అంబాళ్ వారి అఫీసర్స్ వళ్ళం ఒక పెట్టు పీల్చి అన్నాడు రామకిష్టయ్య "మరీ అంత దిగజారిపోకు రెడ్డీ... ప్రతి సమస్యకు ఒక పరిష్కారమంటూ వుంటుంది..."

"నాకా నమ్మకం పోయిందయ్యా. వీరప్ప నీ మాట కూడా వినడంలేదని, నిన్న "జీతుల మారి నక్కా" అని మొహంమీందే అనేశాడని తెలిసింది. నీ మంత్రాంగం, సహాయం తీసుకుంటే మొదటికే చెడుతుందేమో!..." సందేహిస్తూ అన్నాడు పెంటారెడ్డి

బల్లి "కిచ కిచ" మన్నట్టు నవ్వాడు రామకిష్టయ్య...

"ఈ కరణం బిడ్డ సంగతి నీకు తెలీదు రెడ్డీ! అందరికీ ఒక సమస్యకి రెండు మూడు పరిష్కారాలు దొరకుతే. మాకు పరిష్కారాలు సమస్యలు అని విడిగా కాక అన్నీ ఒకేలా దొరుకుతాయి అందుకే సమస్యలతో సమస్యలను. పరిష్కారాలతో సమస్యలను సమస్యలతో పరిష్కారాలను, పరిష్కారాలతో పరిష్కారాలను... ఇలా అన్నీ కలిపిలిగా..."

రామకిష్టయ్య ఏం చెప్పబోతున్నాడో పెంటారెడ్డికి అర్థం కాలేదు

"అసలు విషయం చెప్పవయ్యా పంతులూ... అవతల వీరప్ప కంట్రాక్టు ఇంకోళ్ళకు ఇచ్చేసినా ఇచ్చేరల్లు..."

"నే చెప్పేది జాగ్రత్తగా విను..." అని చెవిలో ఏదో చెప్పాడు రామకిష్టయ్య... వింటూ వుంటే పెంటారెడ్డి ముఖంలో రంగులు మారాయి. ముఖం వికసించింది.

"అట్టాగా!... బలే సెప్పినావు... నాకీ కంట్రాక్టు దొరికెనా నీ నోట్లో తేనె!"

* * *

"రుద్రుడు అడ్డం వచ్చినా ఈ పని నీకే ఇప్పిస్తా... నువ్వేం బుగులు పడమాక...."

వీరప్ప గొంతు పంచాయితీ ఆఫీసులో ఖంగున మ్రోగింది. వీరప్పది నిండైన విగ్రహం గుమ్మడికాయలాటి ముఖంలో. చిన్న నుదుటి పైకి దుబ్బలాటి జుట్టు వెనక్కి దువ్వాడు ఒకటే ఆరా మెద్రడుకలు నెరిసిపున్నాయి ఇద్దరు జబ్బాలో రాటుదేరిన బలమైన శరీరం. ఎర్రటి చిన్న కళ్ళు

తీక్షణంగా చూస్తే చాలు. అవతలి మనిషి సగం చస్తాడు గొంతెత్తితే ఆధాటికి గుండెలు అదరవలసిందే.

పంచాయితీ ఆఫీసులో అవతల పని చేస్తున్న గుమస్తాలకు వీరప్ప గొంతు వినపడడంలేదు. ఎక్కువ లాభం చూపిస్తాన్నాడు చెన్నయ్య. అంతే పెంటారెడ్డిని వదిలేశాడు వీరప్ప

"మెటీరియల్ అంతా సిద్ధం చేసుకున్నావా?" వీరప్ప చెన్నయ్యను అడిగాడు.

"కంకర కొట్టిస్తున్నానండి తారుకి ఆర్డరియ్యాలంటే... కూలీలకు అడ్వాన్సులు ఇయ్యడానికిమా అల్లుణ్ణియ్యాలే పంపుతున్నానండి..."

వీరప్ప అదిరిపడ్డాడు

"ఏది నువ్వు మాట్లాడేది మన వూరి రోడ్డు సంగతేనా?" అడిగాడు.

"అవునండీ..."

"వెర్రికుట్టలా వున్నావే? ఇయన్నీ కొని రోడ్డేత్తావా?... నీకేం మిగులుద్ది... నాకేమిత్తావ... రోడ్డు ఎయ్యడానికి మళ్ళీ మళ్ళీ కాంతును తెప్పుకొనీయ్యవా ఏమిటి మగడా?"

**ఇది ప్రయోగశాల .... అంటే మన లేబరేటరీలాటిది. అక్కడ మనం కప్పలనీ వాటినీ కోసి పరీక్షించిచూస్తాం. ఇక్కడకూడా అలాగే ప్రయోగాలు చేయాలి. నీకిప్పుడు పదిహేడేళ్ళు-మొగాడివో కాదో పరీక్షించుకోవాలనుకో.**



రోడ్డియ్యాలి గదా... మరీ..."

"ఓస్సోస్... రోడ్డంటే ఇయన్నీ వుండాలీ? పది లారీల మట్టీ పదిమంది కూలోళ్ళు... అంతే..."

"అంతేనా..." ఆశ్చర్యంగానూ, ఆనందంగాను అన్నాడు చెన్నయ్య.

"అయితే రాస్కో తాను కొనను..."

"ఇక బోయిరా మరి..."

* * *

పట్నం నుంచి అప్పటికప్పుడు తెప్పించాడు పెంటారెడ్డి రెండు గంపలనిండా రకరకాల మిఠాయిలు రెండు కిలోల ఎర్రగా, నేతిలో వేయించిన జీడి పప్పు. ఒక డజను సువాసనలు చిందే ఎర్రటి సిమ్లా ఆపిలు పళ్లు ఇంకో డజను బంగారు రంగులో గోల్డెన్ ఆపిల్సు... పాకెట్టు విప్పకుండా పైకి కనపడే విధంగా కట్టించాడు రెండు పట్టుచీరలు

వీరప్ప ఆఫీసులో వుండగా. వీరప్ప ఇంటికి వచ్చాడు. పెంటారెడ్డి "చెల్లెమ్మా" అంటూ.

'పుష్పవల్లి దూరంనుండే చూసింది పెంటారెడ్డి రావడం. అతడు తెచ్చే "సారె"ను బట్టి విషయం గ్రహించింది నిగ నిగలాడే ఆమె బుగ్గలు, చిరునవ్వు సవ్వడితో, సొట్టలుపడి ఆమె చూసుకుంటున్న అద్దంలో మెరిసాయి

జీడిపప్పు పలుకులు నోట్లో వేసుకుంటూ విషయమంతా వింది పుష్పవల్లి

"బెంగ లేకుండా నువ్వు వెళ్ళిరా అన్నయ్యా కూలివాళ్ళను వాళ్ళను మాట్లాడుకో... నీకు కావలసిన సంతకం వేచేయిస్తా"

మిరుమిట్లు గొలిపే దీపాలున్న స్టూడియోలో నుంచి బయటకు వచ్చినట్టుంది పెంటారెడ్డికి. ఆ చీకటిలో చూశాడు పెంటారెడ్డి వీరప్పను.

పెంటారెడ్డిని వీరప్ప చూశాడు క్షణంలో వెయ్యోవంతులో విషయం అర్థమైంది

"అమ్మ నాకొడకా! ఒరే కిరణం పంతులూ నీ బుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు... చిన్నని ఏం ప్రయోజనం... అంతా ఆ స్వామినాథన్‌గాడి ప్రయోగాల ఫలం...హుం... ప్రయోగాలు..."

* * *

వీరప్ప తండ్రి భైరప్ప భైరప్ప తండ్రి

రుద్రప్ప రుద్రప్ప ఇంట్లో పెళ్ళాం కాకుండా అయిదుగురు వుండే వారట రుద్రప్ప భార్య-వీరప్ప బామ్మ-ఇప్పటికీ చెబుతూ వుంటుంది. దొరల కాలంలో కొన్నాళ్ళు మిలిటరీలో పనిచేసి వచ్చాడు రుద్రప్ప కొంత బంగారం, డబ్బు కొట్టుకు వచ్చాడు యుద్ధం జరిగేటప్పుడు. గ్రామంలో పలుకుబడి సంపాదించాడు, పలుకుబడితో బాటు దర్పం, గర్వం, అహంకారం అలవరచుకున్నాడు.


పది, పన్నెండు సంసారాలు రుద్రప్ప పేరు చెప్పుకుని. నాశనమయి వూరూ. పేరూ లేకుండా పోయాయి. పదుల ఎకరాలు పండలు చేశాడు. పాడైన సంసారాల బంగారం. వెండి ఇతర ఆభరణాలు రుద్రప్ప ఇనప పెట్టెలో చేరిపోయాయి. పెళ్ళాం, పెట్టె తీసి వూరుకోక లేళ్ళ వేటకెళ్ళేవాడు రుద్రప్ప. వేడిగా లేడి మాంసం తిని చిక్కటి విదేశీ మద్యం త్రాగి. తుపాకి చేత బుచ్చుకుని. రుద్రప్ప వీధిన వెడుతుంటే ఆడంగులు ఇళ్ళల్లోకి వెళ్ళేవారు కారు ఏభైవ ఏట హఠాత్తుగా గుండె పోటుతో చంద్రమ్మను విధవని చేసి రుద్రప్ప చచ్చాడు (వూరంతా అలాగే అన్నారు)

తర్వాత రుద్రప్ప కొడుకు భైరప్ప. భైరప్ప పేరు చెపితే ఏమీ పట్టించుకోకుండా పిచ్చోళ్ళు తిరతిర పనులూ నిద్ర రానివి పసిపిల్లలు కిర్తెక్కలా ఓ బోసినవ్వు నవ్వి తల్లి చన్ను కుడిచేవారు. పెద్దవాళ్ళే హడలి చచ్చేవారు. భైరప్ప పొలం ప్రక్కన ఎవరి పొలము వుండ టానికి వీల్లేదు... ఆరు వందలవరకూ ఊడుపు. యాభై ఎకరాల కొబ్బరితోటలు. మూడు, నాలుగు వేల గొడ్ల పాడి... ఇదీ వీరప్ప పుట్టేనాటికి పరిస్థితి.

వీరప్ప తల్లి నెరగడు. భైరప్పతో మొదటి సారిగా కాపురానికి వచ్చినప్పుడే ఆ అర్భకురాలి అయిదు ప్రాణాలలో నాలుగు ఎగిరిపోయాయి. ఆ ఒంటి ప్రాణంతో కొన్నాళ్ళు కాపురంచేసి వీరప్పను కని చనిపోయింది

వీరప్ప బామ్మ కాక మేనత్త కూడా వాళ్ళ ఇంటిలోనే వుండేది. వీరప్పకు పదేళ్ళు వచ్చి లోకం అంటే తెలుస్తూ వుండగా, అనిపించేది తమ ఇంటిలోకి అందంగా వుండేది తన అత్తే అని పేరు కూడా చాలా బాగుండేది. "కాంచన" కాంచన అత్తయ్య వీరప్పకి స్నానం చేయించేది. మెత్తని ఆ చేతులు తన వంటిని రుద్దుతూ వుంటే ఎంతో హాయిగా వుండేది. వళ్ళు తడి తుడిచి పౌడరురాసి తన బుగ్గలు ముద్దు పెట్టుకుంటుంటే. మెత్తని ఆమె గుండెలు మొహానికి తగిలి ఎంతో బాగుండేది. అయితే వీరప్పకు చాలా ఇష్టమైనదీ. ఎంతో ఆతృతగా ఎదురు చూసేది ఒకటుండు.

పెరుగుతో అన్నం తినిపించి వళ్ళో పడుకో పెట్టుకునేది కాంచన అత్తయ్య. బూరుగు దూది పరుపులా మెత్తగా ఆమె వడి. మిలమిల మెరుస్తూ ఆమె మెడలో బంగారు గొలుసు పైకి చూసేటప్పుడు తన మొహానికి తగులుతూ. నల్లటి జుట్టులో, మెరుస్తూన్న ఆమె మొహం వెలుగు నీడల్లో. కానీ కథ చెప్పేటప్పుడు ఆమె ఎర్రటి పెదవుల కదలిక. అన్నిటికీ మించి ఆమె వంటి సువాసన... ఎంతో బాగుండేది. అయితే ఆమె ముఖంలో అందరికీ వుండేలా ఎర్రటి కుంకుమ లేదు. పెళ్ళయిన కొద్దిరోజుల్లో భర్త పోయాడుట ఇచ్చిన మూడు వేలకట్నం. ఇరవై కాసుల బంగారం ఏడెకరాల పొలం అన్నీ స్వాహా అయ్యాయని. ఆ మొగుడు మందాకొడుకు దిబ్బంతా తగలేసి దేవతలాంటి "పిల్ల" దీన్ని సర్వనాశనం చేసి చచ్చాడని బామ్మ తిడుతూ వుంటే వినేవాడు. వీరప్ప




స్కూలు నుంచి వచ్చిన వీరప్పకు ఒక రోజు ఇంట్లో చాలా విచిత్రంగా కనిపించింది. తండ్రి చేతిలో కొరడా వుంది. అరుస్తూ వున్నాడు. కాంచన అత్తయ్య వంటి నిండా దెబ్బలు. బామ్మ అరుస్తూ తిడుతూ వుంది. వీరప్ప తండ్రి అంటు న్నాడు

"ఎంత అప్రాచ్యపు పని చేసింది. ఛీ.. ఛీ.. ఎంత ఇదైతే మాత్రం ఇంత "ఏడుపా"... ఎవ్వాళ్ళనుంచి నడుస్తోందో ఈ గ్రంథం... ఏదో "ఏడిచిందిలే" వూరుకుందామంటే, మరి వాడి తోటా?"

గ్రంథం అంటే పుస్తకమని, "ఏడుపు" ఏడవటం అనే అర్థాలు కాక వేరే ఏవో వున్నాయని వీరప్పకు తెలుస్తోంది.


రెండు రోజుల తర్వాత తెలిసింది, కాంచన అత్తయ్య లేచిపోయిందని...

కొన్నాళ్ళు వింతగా అనిపించినా క్రమంగా మర్చిపోయాడు వీరప్ప స్కూలు ఫైనలు పూర్తయి. కాలేజి చదువుకోసం. దూరంగావున్న విశాఖపట్టణం కాక దగ్గరగా మద్రాసు కు పంపించాడు. వీరప్ప తండ్రి ఎఫ్ ఎ లో చేరాడు వీరప్ప అప్పుడే పరిచయమయింది లేబొరేటరీ అసిస్టెంటు స్వామినాథన్‌తో... అక్కడే ప్రయోగాలు చేయడం నేర్చుకున్నాడు వీరప్ప

* * *

నెల నెలా అడిగిన మొత్తంకన్నా ఎక్కువ గానే వస్తూ వుండే డబ్బు. నలుగురు కలిసి ఒక గది తీసుకున్నారు. వీరప్ప స్నేహితులునూ. వీరప్పది సైన్సు గ్రూపు వాళ్ళలో ఇద్దరు ఆర్ట్సు గ్రూపు ఒకరు కామర్సు గ్రూపు అందరూ పదహేడు పద్దెనిమిది సంవత్సరాల వాళ్ళే.

మనియార్డరు మూడు వందలు అందుకోటం వుండే లేబ్ అసిస్టెంటు స్వామినాథన్ తోడి అయ్యాడు. వీరప్పకి.



"ఏం గురూ! నువ్వేం సిమలో చదువుతూ వున్నావనా మూడువందలు పంపుతారు? మిగిలిన వాళ్ళకి నెలకి అరివై కూడా రావడంలేదు..."

"మా నాన్న భూస్వామి...మాకు అరొందల ఎకరాలు వుంది..." గర్వంగా అన్నాడు వీరప్ప

"అది సంగతి! చూడగానే అనుకున్నా... యువరాజులా బతకాల్సినోడివి. ఆ దరిద్రం గాళ్ళతో ఎందుకు...నాతో రా..."

భుగాపడుతూ వెళ్ళాడు వీరప్ప స్వామినాధన్‌తో ఖరీదైన హోటల్లో. చేపలకూర. తాబేలు పులుసు పెట్టించాడు సాయంత్రం బీచికి తీసుకు వెళ్ళి సినిమా చూపించాడు. రాత్రికి చికెన్‌బిర్యానీ పెట్టించాడు. అంతా కలిసి ఇద్దరికి పాతిక రూపాయలకి మించలేదు...అయ్యరు హోటలులో సాంబారు మెతుకులు తింటున్న వీరప్పకి లోకం ఇంకా ఎంతో వుందని అప్పుడర్థమైంది

మళ్ళీసారి స్వామినాధన్ పిలవకుండా తనే పిలిచాడు ఇద్దరూ శుభ్రంగా భోంచేసి బీచికి వెళ్ళి, అక్కడ నుండి "ఇంకో" చోటికి తీసుకు వెళ్ళాడు స్వామినాధన్ కొత్త స్థలానికి వెళ్ళిన వీరప్ప అడిగాడు ఇదేమిటని.

"ఇవి ప్రయోగశాల...అంటే మన లేబరేటరీ లాటిది. అక్కడ మనం కప్పలని వాటినీ కోసి పరీక్షించి. చూస్తాం ఇక్కడ కూడా అలాగే ప్రయోగాలు చేయాలి నీవిప్పుడు పదిహేడేళ్ళ నవ్వింకా మొగాడివో కాదో పరీక్షించుకోవాలనుకో...మన లేబరేటరీలో అది కుదరదు. ఇక్కడకు రావాలి...రా లోపలికి..."

అటువంటి చోటు ఎప్పుడూ చూడలేదు వీరప్ప గాలి అడివి స్థలంలో సెంటు వాసనలు. అగరు వత్తుల వాసనలు పలుచని దుస్తులతో, సరిగా బట్టలు వేసుకోని ఆడవాళ్ళ పరువాల ప్రదర్శన పుష్కలంగా వున్న నడివయసు ఆడది స్వామినాధన్ చూసి నవ్వింది తెల్లగా వున్నాయి పళ్ళు. వదులుగా వేసుకుంద దుస్తులు పుక్కిట బిగించలేకేమో!...

"పుదయ అనుభవం...పణం దండిగా ఇరుక్కుం...? (కొత్త అనుభవం...డబ్బు బాగానే వుంది...) అన్నాడు.

"ఎప? తెలుంగుక్కారా? నాన్ పాకిలాం.. (ఎవరు తెలుగు వాడా? నేను చూసుకుంటా...")

ఆశ్చర్యంగా అన్నాడు స్వామి...నీవా?... (నువ్వా?)"

"నీ కవలెప్పడాదు..." (నువ్వేం భయపడకు...)

తమిళంలో జరిగే సంభాషణ ఒక్క ముక్క అర్థంకాలేదు వీరప్పకి తన చిన్నప్పుడు ఇంట్లోనుంచి వెళ్ళిపోయిన కాంచన అత్తయ్యలా వుంది ఆమె. అయితే అత్తయ్య నాజూగ్గా వుండేది... ఈవిడ లావు

లోపలికి వెళ్ళాడు ఆమె వెంట వీరప్ప వింతగా చూస్తున్నారు ఆడపిల్లలు

"చాలా వుక్కగా వుంటుంది మద్రాసులో... స్నానం చేద్దాంరా..."

స్నానం చేయిస్తుంటే చిన్నప్పటి రోజులు గుర్తుకు వచ్చాయి వీరప్పకి అయితే అప్పటికి ఇప్పటికి ఒకటే తేడా? వయసు వస్తున్న వీరప్పకి ఈ ప్రౌఢ స్త్రీ చేస్తున్నదేదో కొత్తగా వుంది...పారిపోవాలనుంది...ఎలా బట్టలు లేవే తను పారిపోకుండా ఇలా చేసిందా? స్వామినాధన్ మీద కోపం వచ్చింది.

మర్నాడు స్వామినాధన్ వెకిలిగా నవ్వుతూ అన్నాడు "ఎలా వుంది ప్రయోగం?"

"ఆ లావాటిది నా జేబులో పది రూపాయలు కొట్టేసింది..."



## స్పెషలిస్ట్

"ఏమిటి డాక్టరుగారు అయిదు నిమిషాల నుంచి అమ్మాయి కళ్ళలోకి అలా తదేకంగా చూస్తున్నారు ఏమి ఒప్పరేమిటి?" అన్నారు

● నందం

"ఆయన ఐ స్పెషలిస్ట్ కదా, అలాగే చూస్తుంటారు" అంది వరప్ప.

-కె భూపతి (తిరుమల)

"అంతేనా ఇంకేమీ చెయ్యలేదా?" స్వామినాధన్ అడిగాడు జరిగింది తలచుకుని సిగ్గుతో వీరప్ప లేత బుగ్గలు ఎరుపెక్కాయి

"నన్నెప్పుడు అక్కడకు తీసికెళ్ళకు..." గట్టిగా అన్నాడు వీరప్ప

వారం గడిచింది. స్నానఘట్టం మరిచిపోలేకపోతున్నాడు వీరప్ప వయస్సు వరదతో పోరాడుతో సుడిగుండంలో చిక్కుకున్నాడు. పూర్తిగా మెలిగిపోయాడు

"ఇవ్వాళో రేపో నవ్వు వస్తావని నాకు తెలుసు..." తనని కలుసుకున్న వీరప్పను నవ్వుతూ చూస్తూ అన్నాడు.

"పరీక్ష నాళిక ఎలావుంది?" అడిగాడు

"పరీక్ష నాళికా? అంటే..."

"ఆ నడివయస్సు సుందరి... అదేగా పరీక్షిస్తే... ఇవ్వాళ నుంచి అదే మన కోడ్"

"అది పరీక్షనాళికా కాదు... బీకర్... మరీ లావు..."

"వార్నీ... నువ్వు చాలా ఫాస్టే!...ఇంటికి వుత్తరం రాయి... ప్రయోగాలు చేసుకోవాలి.. ఇంకో రెండువందలు ఎక్కువ పంపమను..."

స్వామినాధన్ సలహామీద అలాగే వుత్తరం వ్రాసి పడేశాడు. వీరప్ప ఇంటికి

* * *

వారం వారం ప్రయోగశాలకు వెడుతూ వున్నాడు వీరప్ప స్వామినాధన్ సలహాలు పాటిస్తూ.

"ఎప్పుడూ ఒకే టెస్టుట్యూబ్‌తో ప్రయోగాలు చెయ్యకూడదు. రకరకాల టెస్టుట్యూబ్‌లు. కెమికల్సు వున్నాయి అవన్నీ చేస్తేనే గ్రాడ్యుయేటవుతావు ఇటువంటి విషయాల్లో సింహంలా వుండాలి సింహం చూడు ఒక్కసారికొట్టిన

ఫీలింగ్ ?



# ఎదిగే వయసులోని ఆ ప్రత్యేకమైన సంవత్సరాలు
# చేయాలి వాటిని మీరు నెస్ప్రే సంవత్సరాలు

బాలలందరూ జీవితంలోని ఒక వయసులో ఆడుతూ, పాడుతూ, ఎన్నో తెలుసుకుంటూ, ఎన్నో పరిశోధిస్తూ ఉంటారు. శరీరానికి, మనసుకి ఒక ఆకృతి ఏర్పడే సమయం అది. ఆ వయసులో కొన్ని ప్రత్యేకమైన అవసరాలుంటాయి. పాల అవసరం వంటివి.

పాలు ఎంతగా అవశ్యకమైనవో అందరికీ తెలుసు. అయితే కేవలం ఎక్కువ పాలు కాదు శ్రేష్ఠమైన పాలు మాత్రమే ఎదిగే బిడ్డకి నిజంగా సహాయపడతాయని ముఖ్యంగా తెలుసుకోవాలి. ఈ ఆలోచన మా మనసులో వుండడంతో, నెస్లేలోవున్న మేము నెస్ప్రే తయారుచేస్తాము-మీ బిడ్డకి ఎంతో అవసరమైన సమయంలో కావలసిన శ్రేష్ఠమైన, విలువైన పాలు.

## నెస్ప్రేపాలు గ్రామీణ ప్రాంతం నుంచి అప్పుడే వచ్చినవి

నెస్ప్రేకి శ్రేష్ఠమైన పూర్తి మీగడ పాలు లభిస్తాయి. ఆ తర్వాత దాని సహజమైన శ్రేష్ఠత, స్వచ్ఛతని కాపాడడానికి కఠినమైన నాణ్యతా విధానాన్ని అవలంభిస్తాము. మేము పాలని పాశ్చరైజ్ చేస్తాము. ఒకే నాణ్యత కలిగి ఉండేట్లు చేస్తాము.

దానిని, పాలలోని క్రొవ్వుపదార్థాలు, మాంసకృత్తులు, శ్రేష్ఠమైన పాలలోవుండే ఇతర ముఖ్యమైన వాటితో పోషకశక్తి పెంపొందించుకున్న పాలపొడిగా మారుస్తాము.

దానికి A మరియు D విటమిన్లు 28% క్రొవ్వుపదార్థంతో మరింత సత్తువ కలుగచేసి రుచికరమైన మీగడతో వుండేటట్లు తయారు చేస్తాము. అందుకే ఇది ఇతర రకాల పాలు అన్నిటి కన్నా సమృద్ధిగా మీగడ వుండి ఎంతో రుచికరంగా వుంటుంది.


## తక్షణం కరుగుతుంది

తొందరపడే పిల్లలెందరో వుంటారుగదా, వారికోసం శ్రేష్ఠంగాను వీలుగాను వుండే నెస్ప్రే తయారుచేస్తాము.

గోరువెచ్చని లేక చల్లని నీటిలో ఇది 5 సెకన్లలోనే కరుగుతుంది. కాబట్టి మీ బిడ్డకు కావలసినప్పుడు వెంటనే ఒక గ్లాసుడు పాలు సిద్ధమవుతాయి. చింతించవలసిన అవసరం ఉండదు. ఉండలు కట్టదు, ముద్ద అవదు, వ్యర్థంకాదు.




నెస్ప్రే మిల్క్ మీకు కావలసినప్పుడు చేతికి అందుబాటులో వుంటుంది. ఎదిగే సంవత్సరాలలో మీ బిడ్డకి మీరు ఇవ్వగలిగిన స్వచ్ఛమైన విలువైన పాలు, అవి నెస్ప్రే సంవత్సరాలు






# నెస్ప్రే
ఎదిగే సంవత్సరాలకి విలువైన
పూర్తి మీగడ పాలు

HTD—FSL—8178

ఇంతుపు మాంసం మిగిలిపోయినా మళ్ళీ తినదు... అలాగే నువ్వు కూడా..."

ఈ ప్రయోగాల గీతోపదేశం బాగా బుర్రకెక్కింది వీరప్పకి. ఆనకట్ట తెగిన ఘీంకరించే ఉధృతమైన పురకలు వేసే భీకరనదిలా విజృంభించాడు.

"స్వామీ! ఇవాళ నేను సోడియంతో ప్రయోగం చెయ్యదలుచుకున్నానోయ్..." అనేవాడు.

లేబరేటరీలో పనిచేసే స్వామినాధన్. సోడియం పసుపురంగులో మండుతుందని తెలుసు.

ఆరోజు పసుపుపచ్చని ఛాయలో వుండే సుందరి హాజరుగా వుండేది వీరప్పకోసం

"నాకీరోజు బీకరులో కాల్షియంతో ప్రయోగం చెయ్యాలని వుంది" అనేవాడు

కాల్షియం కాలితే ఎర్రటి ఎరుపురంగులో మండుతుంది బీకరు అంటే లావాటి పెద్ద పొట్ట వున్నది అని అర్థంచేసుకునేవాడు స్వామినాధన్.

ఇలాగే కాపర్‌తో (కాపర్ వుదారంగులో మండుతుంది - దామనభాయ అని స్వామినాధన్‌కు అర్థం అయ్యేది) రకరకాల సైజులలో పరీక్షనాళికలతో ప్రయోగాలు చేశాడు వీరప్ప ఎప్పుడూ మొదట్లో వీరప్ప చేసిన 'సింహం తాలూకు గుణాలు' మర్చిపోలేదు విచిత్రంగా అవి అతని మెదడులో స్థిరంగా నిలబడిపోయాయి అతని తెలివి గ్రహించలేకపోయినా, శరీరం కొట్టిన 'వేట'ను గుర్తించేది

స్వామినాధన్ ప్రయోగాలు చేయిస్తూనే వున్నాడు. డబ్బు చాలక బొమ్మ చంద్రమ్మ బంగారు మురుగులు అడిగితెచ్చుకువాడుకున్నాడు ప్రయోగం చేస్తూ వుండగా కెమికల్సు తగిలి ఇత్తడిగా మారిపోయాయనిచెప్తే నిజమేననుకుని నప్పింది చంద్రమ్మ.

ఎఫ్ ఏ మొదటి సంవత్సరం ప్యాసకాలేక పోయాడు. వీరప్ప నాలుగేళ్ళయినా ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కొన్ని లావాదేవీలు చూసుకుందామని వచ్చిన భైరప్పకు తనకొడుకు చేసే "ప్రయోగాలు" తెలిసాయి. వెంటనే చదువు మానిపించి ఇంటికి తీసుకువచ్చేశాడు.

నాలుగు నెలలు తిరిగేలోగా పుష్పవల్లి నిచ్చి పెళ్ళిచేశాడు పోట్లగిత్తలా దూకుడుగా వుండే భర్తను చూసి పుష్పవల్లి ఎంతో సంతృప్తి పడింది.

నాలుగురోజులు గడిచిన తర్వాత అశక్తుడిగా వున్న భర్తను అడిగింది.

"వంట్లో బాగాలేదా?"

"బాగానే వుంది... కాని... కాని..." నీళ్ళు నమిలాడు.

"ఏమిటి అంస్వం..."

"నా ఖర్మ... ప్రయోగాలు... వెధవ ప్రయోగాలు... సింహంలా వుండాలిట... పులిలా కాదుట... ఒకసారి వేటాడిన మాంసం తినకూడదుట... ఇప్పుడు నేచెప్పినమాట నా శరీరం వినడంలేదు..."

ఏదో గొణుక్కుంటున్న భర్తవైపు నిరసనగా చూసి "అయితేంగా నాలుగురోజుల సంబరం ఇక పడుకో..."

ఉస్సూరంటూ ముడుచుకు పడుకున్న భర్తను చూసి... "ప్రయోగాల్ట... ప్రయోగాలు... హుం..." అని దుప్పటి ముసుగెట్టుకుంది పుష్పవల్లి

* * *

భూపరిమితి చట్టం పరిధిలోకి రాకుండా జాగ్రత్తపడ్డాడు వీరప్ప భూములు కొన్ని ఫ్యాక్టరీలకు అమ్మేసి సొమ్ము చేసుకున్నాడు రాజకీయాలలో పులిలాంటివాడని పేరు పొందాడు అయితే అక్కడికివచ్చేసరికి స్వామినాధన్‌చేసిన ప్రయోగాల ఉపదేశం మరచిపోలేకపోతున్నాడు

పెళ్ళయిన అయిదేళ్ళకి వీరప్పకి కూతురు పుట్టింది పొంగిపోతున్న భర్తనుచూసి పుష్పవల్లి అంది.

"మరీ పొంగిపోకు... చచ్చి చెడి సాయంగల విన్నపాలై అన్నట్టు..."

"స్వామినాధన్ వెధవ ప్రయోగాలు తలకి నేర్పివుండకపోతే..."

నిరసంగా అనుకున్నాడు వీరప్ప

* * *

పెంటారెడ్డి రోడ్డుపేకతో మట్టి పోయిస్తున్నాడు రామకృష్ణయ్య నిలపాకు పెంటారెడ్డి బుణం వుంచుకోలేదు

కొత్తపట్టుచీరలో మెరుపుతీగలా మెరుస్తోంది పుష్పవల్లి

బంగుమంటూ పట్నంలో వుపన్యాసం ఇచ్చి వచ్చిన వీరప్ప. పుష్పవల్లిని చూసి గతుక్కుమన్నాడు

* * *

"నాన్నా : పట్నంలో వుపన్యాసం ఇచ్చావుట... నాకు చెప్పవా!" వీరప్పని కూతురు అడిగింది...

వుద్రేకంగా మొదలుపెట్టబోయిన వుపన్యాసం, పుష్పవల్లిని చూసి. ఆపేశాడు వీరప్ప.

"కొత్తబ్బెం జలుబు చేసింది. మీ అబ్బకలేనప్పుడు బెల్లీ అడుగు... అయినా ఇట్టో అంత బెచ్చిగారాదు..."

---



ఫస్ట్

"మా వాడికి లెటర్ రైటింగ్ పోటీలో ఫస్ట్ ప్రయిజు వచ్చిందోయ్" అన్నాడు దయానందం.

"అలాగా, దేనిమీద పోటీ" అడిగాడు రాగానందం

"అలవాటైనదే; డబ్బు పంపమని నాన్నకి ఉత్తరం రాయడం" చెప్పాడు దయానందం.

-సి హెచ్ లక్ష్మిప్రియ (కంటకర్ల)

---

లావు

